# దశ

నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM

మంగళవారం 01 07 2025

సంపుటి 1 సంచిక 62

పేజీలు : 03

UDYAM / TS-09-0148996




## పటాన్ చెరులో పేలిన రియాక్టర్ 16 మంది మృతి

..2వ పేజీలో



## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

..2వ పేజీలో




దశ
నిజం.. నిర్భయంగా..
02
మంగళవారం
01-7-2025
WWW.DASHANEWS.COM



## జూరాల 14 గేట్లు ఎత్తివేత

**దశ, హైదరాబాద్:** జూరాల ప్రాజెక్టుకు వరద ఉద్ధృతి పెరుగుతోంది. సోమవారం సాయంత్రం వరద ఉద్ధృతిని దృష్టిలో పెట్టుకుని అధికారులు 14 గేట్లు ఎత్తివేశారు. జూరాల ఇన్‌ఫ్లో లక్షా 26 వేల క్యూసెక్కులు కాగా, ఔట్‌ఫ్లో 1,20,185 క్యూసెక్కులకు చేరుకుంది. జూరాల పూర్తి నీటిమట్టం 318.516 మీటర్లు కాగా, ప్రస్తుతం 317.360 మీటర్లకు చేరుకుంది. జూరాల పూర్తిస్థాయి నీటి నిల్వ 9.657 టిఎంసిలు కాగా... ప్రస్తుతం 7.389 టిఎంసిలకు చేరుకుంది.

# పటాన్ చెరులో పేలిన రియాక్టర్
# 16 మంది మృతి



**దశ, హైదరాబాద్:** పటాన్ చెరులోని ఓ పారిశ్రామిక వాడలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. పాశమైలారం లోని సీగాచి కెమికల్స్ కంపెనీలో ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించింది. పేలుడు ధాటికి కార్మికులు 100 మీటర్ల వరకు ఎగిరిపడ్డారని సమాచారం. పేలుడు ధాటికి షెడ్డూ కూలిపోయింది. ఈ ప్రమాదంలో 16 మంది కార్మికులు మృతి చెందారు. మరో 30 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. పేలుడు తరువాత అక్కడ పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి.సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది పాశమైలారంలో ఘటనా స్థలానికి చేరుకుని మంటల్ని ఆర్పివేసేందుకు యత్నిస్తున్నారు. గాయపడిన వారిని చికిత్స అందించేందుకు సమీపంలోని ఆసుపత్రికి తరలిస్తున్నారు. రియాక్టర్ పేలడంతో ప్రమాదం చోటుచేసుకున్నట్లు సమాచారం. ఆ సమయంలో కంపెనీలో ఎంత మంది ఉన్నారు అనేది తెలియాల్సి ఉంది.పేలుడు ధాటికి అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ పూర్తిగా కూలిపోయింది. ఆ బిల్డింగ్‌లో పెద్దఎత్తున కార్మికులు ఉన్నారు. రెస్క్యూ టీమ్స్ అడ్మినిస్ట్రేషన్ భవనం నుంచి ఆరుగురిని మాత్రమే బయటకుతీసుకొచ్చాయి. మరోవైపు హైడ్రా, ఫైర్, పోలీస్ సిబ్బంది సంఘటనాస్థలికి చేరుకున్నారు. హైడ్రా భారీ క్రేన్లను రప్పించి శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటకు తీసేందుకు యత్నిస్తోంది. సహాయక బృందాలు అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ శిథిలాలను తొలగిస్తున్నాయి. ఈ ప్రమాదంలో గాయపడిన వారిలో 20 మందిని చందానగర్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మరో 18 మందిని ఇస్నాపూర్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిసత్తున్నారు. పెద్ద శబ్ధంతో పేలుడు సంభవించడంతో కార్మికులు ప్రాణభయంతో కంపెనీలో నుంచి బయటికి పరుగులు పెట్టారు. కెమికల్ ఫ్యాక్టరీలో మంటల వల్ల ఘాటైన వాసన వస్తోంది. ఘాటైన వాసనలతో స్థానికులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. శిథిలాల కింద 15 మంది ఉన్నట్టు అనుమానిస్తున్నారు.చుట్టుపక్కల ప్రాంతాల వారు అక్కడికి రాకుండా పోలీసులు వారిని అడ్డుకుంటున్నారు. అసలే కెమికల్ ఫ్యాక్టరీ కావడం, అందులోనూ పేలుడుతో ఘాటైన వాయువులు లీకవుతున్నాయి. విష వాయువులు పీల్చితే మరిన్ని అనారోగ్య సమస్యలు వస్తాయని, ప్రాణాలు సైతం పోయే అవకాశం ఉందని పోలీసులు అక్కడికి ఎవరూ రాకుండా చర్యలు తీసుకుంటున్నారు. ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరాతీశారు. అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. క్షతగాత్రులను మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు.

### అతను నాతో అసభ్యంగా
## ప్రవర్తించాడు
**పూర్ణచందర్‌పై స్వేచ్ఛ కూతురు ఆరోపణ**



**దశ, హైదరాబాద్:** తెలుగు యాంకర్ స్వేచ్ఛ వొటార్కర్ ఆత్మహత్య కేసు యావత్ రాష్ట్రాన్ని కుదిపేసింది. ఈ కేసులో నిందితుడు పూర్ణచందర్‌ను ఇప్పటికే పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నారు. స్వేచ్ఛ కూతురు.. పూర్ణచందర్‌పై సంచలన ఆరోపణలు చేసింది. తన తన తల్లి సూసైడ్‌కు కారణమైన పూర్ణచందర్‌ను చంపేయాలని ఆయన చిన్నారి డిమాండ్ చేసింది. అంతేకాక తనతో కూడా అతను అసభ్యంగా ప్రవర్తించాడని ఆరోపణ చేసింది.అయితే తాజాగా పూర్ణచందర్ భార్య స్వప్న మీడియా ముందుకు వచ్చారు. తన భర్తపై స్వేచ్ఛ కూతురు తన భర్తపై వేసిన నిందులు విని తట్టుకోలేకోపోయానని ఆమె అన్నారు. స్వేచ్ఛ కూతురిని పూర్ణచందర్ సొంత కూతురిలా చూసుకున్నారని ఆమె తెలిపారు. స్వేచ్ఛ పూర్ణను బ్లాక్‌మెయిల్ చేసిందని.. తనను కూడా చాలా టార్చర్ పెట్టిందని పేర్కొన్నారు. స్వేచ్ఛ కూతురితో అలా ఎవరు చెప్పిస్తున్నారో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తన భర్త చెడ్డవాడు కాదని.. న్యాయస్థానంపై తనకు నమ్మకం ఉందని ఆమె అన్నారు.


### బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎంపికతో
# పార్టీలో కల్లోలం

**బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి తనను నామినేషన్ వెయ్యనివ్వలేదు**
**గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన నిర్ణయం**
**భారతీయ జనతా పార్టీకి రాజీనామా**



**దశ, హైదరాబాద్:** బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడి ఎంపిక ఆ పార్టీలో కల్లోలం సృష్టిస్తున్నది. పదవి కోసం పోటీపడి భంగపడ్డ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. భారతీయ జనతా పార్టీకి రాజీనామా చేసినట్లు ప్రకటించారు. తన రాజీనామా లేఖను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి పంపినట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తన రాజీనామాను ఆమోదించాలని కిషన్‌రెడ్డిని కోరినట్లు పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి తనను నామినేషన్ వెయ్యనివ్వలేదని ఆరోపించారు. బీజేపీ అధ్యక్ష పదవికి నామినేషన్ వేయడానికి వస్తే.. తన మద్దతుదారులను కొందరు బెదిరించారని, జాతీయ కౌన్సిల్ సభ్యులు మద్దతు ఇవ్వకుండా బెదిరించారన్నారు. పార్టీలో ఉంటారా? సస్పెండ్ చేయాలా? అని హెచ్చరించారని తెలిపారు. నామినేషన్ పత్రాలపై సంతకాలు చేయనివ్వలేదన్నారు. నా నామినేషన్ పత్రంపై సంతకం చేసేందుకు పది మంది సిద్ధంగా ఉన్నారని.. కానీ, మద్దతుదారులను నామినేషన్‌పత్రంపై సంతకాలు చేయనివ్వలేదని విమర్శించారు. నా విషయంలో లక్షలాది మంది కార్యకర్తలు బాధపడుతున్నారన్నారు. రామచందర్‌రావుకు అధ్యక్ష పదవి ఇవ్వడంపై కార్యకర్తల్లో అసంతృప్తి ఉందన్నారు. 2014 నుంచి అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నానన్నారు. బీజేపీ అధ్యక్ష పదవి ఎవరికి ఇవ్వాలో ముందే డిసైడ్ చేశారని, పార్టీ సింబల్‌పై తాను ఎమ్మెల్యేగా గెలిచానని.. రాజీనామా లేఖను సైతం కిషన్‌రెడ్డికి అందించానన్నారు. స్పీకర్‌కు రాజీనామా లేఖను కిషన్‌రెడ్డే పంపించాలన్నారు. పార్టీ కోసం తాను సర్వం ధారపోశానని.. ఉగ్రవాదులకు టార్గెట్‌గా ఉన్నానన్నారు. మీకో దండం.. మీ పార్టీకో దండం అంటూ వ్యాఖ్యానించిన రాజాసింగ్.. పార్టీకి రాజీనామా చేసినా హిందుత్వం కోసం పోరాడుతూనే ఉంటానన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి రాకుండా ఉం దేందుకు నేతలు అడ్డుపడుతున్నారని ఆరోపించారు.

## ప్రభుత్వ వైఫల్యంతో గురుకులాలు నిర్వీర్యం :హరీశ్



**దశ, హైదరాబాద్:** బీఆర్ఎస్‌పాలనలోదేశానికేఆదర్శమైనగురుకులాలు, రేవంత్ రెడ్డి పాలనా వైఫల్యం వల్ల నిర్వీర్యం అవుతుండటం దారుణమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. విద్యావ్యవస్థ పట్ల కాంగ్రెస్ చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరి లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ పిల్లల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నదని ఆరోపించారు. రేవంత్ పాలనలో గురుకుల పాఠశాలలు, కళాశాలల పరిస్థితి రోజురోజుకు దిగజారుతుండటం శోచనీయమని వెల్లడించారు. జనవరి నుంచి కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో కోడిగుడ్లు, మాంసం, అరటి పండ్ల సరఫరా నిలిచిపోయాయని చెప్పారు. బకాయిలు చెల్లించకుంటే జులై 1 నుంచి అన్ని రకాల ఆహార పదార్థాలు, ఇతర సామాగ్రి సరఫరాను నిలిపేస్తామని హెచ్చరించే పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు.మరోవైపు 13 నెలలుగా రూ.450 కోట్లకుపైగా అద్దె బకాయిలు చెల్లించక భవనాల యజమానులు తాళాలు వేస్తున్న దుస్థితి నెలకొన్నదని చెప్పారు. యూనిఫామ్, బూట్లు, స్కూల్ బ్యాగులు.. తక్షణమే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.



## సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన సీపీఐ నాయకులు

**దశ, హైదరాబాద్ :** ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని సీఎం ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సీపీఐ నాయకులు, ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం , మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి తో పాటు పలువురు నేతలు ముఖ్యమంత్రిని జూబ్లీహిల్స్ నివాసంలో కలిశారు. గ్రామ పంచాయతీ కార్మికులు, అంగన్ వాడీ, ఆర్టీసీతో పాటు పలు ప్రజా సమస్యలపై వారు ఈ సందర్భంగా సీఎం తో చర్చించారు. అలాగే, పలు అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలను వివరించారు.

## రైల్ రోకో చేసి తీరుతాం: కవిత



**దశ, హైదరాబాద్:** తెలంగాణ జాగృతి, యూపీఎఫ్ జూలై 17న తలపెట్టిన రైల్ రోకోకు మద్దతుగా సింగరేణి జాగృతి రూపొందించిన పోస్టర్ ను సోమవారం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆవిష్కరించారు.
ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిందే. తెలంగాణ జాగృతి, యూపీఎఫ్, బీసీ సమాజం పోరాటాలతోనే రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చింది.. అసెంబ్లీ, కౌన్సిల్ లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించే రెండు వేర్వేరు బిల్లులు పాస్ చేసింది. ఈ బిల్లులకు చట్టబద్ధత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నం చేయడం లేదు. ఎన్ని అడ్డంకులు సృష్టించిన రైల్ రోకో చేసి తీరుతాం. రైల్ రోకోకు సింగరేణి జాగృతి సంపూర్ణ మద్దతు ప్రకటించింది.. బీసీ రిజర్వేషన్ల కల్పన, రైల్ రోకో అంశాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తాం. జూలై 16, 17, 18 తేదీల్లో ఎవరూ ప్రయాణాలు పెట్టుకోవద్దని మరోసారి విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



## సీఈఐఆర్తో ₹1 లక్ష విలువైన 5 ఫోన్లు రికవరీ

**దశ, హుజూరాబాద్:** హుజూరాబాద్ పట్టణంలో తరచుగా జరుగుతున్న ఫోన్ దొంగతనాలను అరికట్టేందుకు, పట్టణ సీఐ కరుణాకర్ నేతృత్వంలోని ప్రత్యేక బృందం సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) సాంకేతికతను ఉపయోగించి సుమారు ₹ 1 లక్ష విలువైన ఐదు మొబైల్ ఫోన్లను తిరిగి పొందింది. రికవరీ చేసిన ఫోన్లను వాటి అసలు యజమానులకు అప్పగించారు. ఈ సందర్భంగా బాధితులు సీఐ కరుణాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తమ పరిధిలో ఫోన్లు పోగొట్టుకున్న వారు వెంటనే పోలీస్ ఠాణాలో ఫిర్యాదు చేయాలని సీఐ కరుణాకర్ అన్నారు.



## జిల్లా కోర్టు జిపిగా ఫరిదోద్దీన్ నియామకం

**దశ, సూర్యాపేట :** సూర్యాపేట జిల్లా కోర్టు ప్రభుత్వ న్యాయవాది (జిపి) గా ఫరిదోద్దీన్ నియామకం అయ్యారు . సోమవారం జిల్లా జడ్జి చేతులమీదుగా ప్రభుత్వ నియామక ఉత్తర్వులు అందుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మాజీమంత్రి వర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి , ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ చెవిటి వెంకన్న యాదవ్ , నూకల సుదర్శన్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.



## బొచ్చె'డంత చేప


**దశ, నిర్మల్:** కడెం జలాశయంలో ఆదివారం సాయంత్రం చేపల వేటకు దిగిన పెద్దూరు కు చెందిన ముత్యాలు వలకు బొచ్చె రకానికి చెందిన భారీ చేప చిక్కింది. తూకం వేస్తే 22.5 కిలోలుంది. ఈ భారీ చేపను స్థానికులు ఆసక్తిగా తిలకించారు.

దశ
నిజం.. నిర్భయంగా..





మంగళవారం
1-7-2025
WWW.DASHANEWS.COM


# ధోని కి 'కెప్టెన్ కూల్' ట్రేడ్ మార్క్

## ఆమోదం తెలిపిన రిజిస్ట్రీ

టీమ్ఇండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ (MS Dhoni) అనగానే మనకు గుర్తొచ్చేది 'కెప్టెన్ కూల్' (Captain Cool) ట్యాగ్ లైన్. సారథిగా భారత్‌కు మూడు ఐసీసీ టైటిళ్లతోపాటు మరెన్నో అపురూప విజయాలు అందించిన ధోనీ మైదానంలో ఎప్పుడూ కూల్‌గా ఉండేవాడు. తీవ్రమైన ఒత్తిడిలోనూ ప్రశాంతంగా ఉంటూ సరైన నిర్ణయాలు తీసుకునేవాడు. అందుకే ఫ్యాన్స్ అతడిని ముద్దుగా 'కెప్టెన్ కూల్' అని పిలుస్తారు. ఈ క్రమంలోనే ఇప్పుడు ఆ నిక్‌నేమ్‌పై హక్కులు పొందేందుకు ట్రేడ్ మార్క్ దరఖాస్తు చేసుకున్నాడు. దీనిని స్పోర్ట్స్ ట్రైనింగ్, కోచింగ్ సర్వీస్, ట్రైనింగ్ సెంటర్ల కోసం వినియోగించనున్నారు. ట్రేడ్ మార్క్స్ రిజిస్ట్రీ పోర్టల్ ప్రకారం ధోనీ దరఖాస్తుకు ఇప్పటికే ఆమోదం లభించింది. 2025 జూన్ 16న ప్రచురితమైన అధికారిక ట్రేడ్‌మార్క్ జర్నల్‌లో ఇది వచ్చింది. ఆమోదం తెలిపిన నాటి నుంచి 120 రోజుల్లోపు ఏదైనా థర్డ్‌పార్టీ నుంచి అభ్యంతరాలు రాకుంటే ట్రేడ్ మార్క్ మంజూరు చేస్తారు. అనేక ప్రయత్నాల తర్వాత చట్టపరంగా ట్రేడ్‌మార్క్ పొందడం పట్ల ధోనీ న్యాయవాది మాన్సి అగర్వాల్ హర్షం వ్యక్తం చేశారు. 'ఈ ట్రేడ్ మార్క్ కోసం అనేక అడ్డంకులు ఎదురయ్యాయి. మొదటగా ట్రేడ్ మార్క్ కోసం దరఖాస్తు చేసినప్పుడు రిజిస్ట్రీ ట్రేడ్ మార్క్ చట్టంలోని సెక్షన్ 11 (1) కింద అభ్యంతరం వ్యక్తం చేసింది.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం





- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి
- మార్కెట్‌లో దళారీ వ్యవస్థకు చోటు లేదు
- గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**దశ, అబ్దుల్లాపూర్‌మెట్:** రైతుల సంక్షమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. సోమవారం బాటసింగారం మార్కెట్ ఆఫీసులో సమీక్ష సమావేశం గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి హాజరయ్యారు. మార్కెట్‌కు సంబంధించిన కార్యక్రమాలు, కొహెడలో నిర్మించబోయే మార్కెట్‌కు సంబంధించిన ప్రాజెక్టు పనులను పవర్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతుల సంక్షమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. మార్కెట్‌లో అధిక కమిషన్లు వసూళ్లు చేసే వ్యాపారులను బ్లాక్ లిస్టులో పెట్టాలని.. అలాగే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గతంలో బాటసింగారం లాజిస్టిక్ పార్క్‌లో మార్కెట్‌ను ఏర్పాటు చేయగా.. కొంతమంది భూములు, షెడ్లను అధిక రేట్లకు లీజ్‌కు ఇచ్చార న్నారు. ప్రస్తుతం రేట్లను తగ్గించాలని లేని పక్షంలో మార్కెట్ పాలకవర్గం వాటి స్థానంలో కొత్త షెడ్లను నిర్మించుకోనున్నట్లు తెలిపారు. కొహెడలో నిర్మించబోయే అధునాతన మార్కెట్‌కు త్వరలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా సమీకృత మార్కెట్‌ను నిర్మాణాలు ఉండబోతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి, వైస్ చైర్మన్ సీహెచ్ భాస్కర చారి, అడిషనల్ డైరెక్టర్ లక్ష్మణుడు, రీజినల్ జాయింట్ డైరెక్టర్ రవికుమార్, జిల్లా మార్కెటింగ్ అధికారి మహమ్మద్ రియాజ్, డీఈ రవీందర్, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఎల్, శ్రీనివాస్, డైరెక్టర్లు జైపాల్ రెడ్డి, బండి మధుసూదన్ రావు, అంజయ్య, లక్ష్మి, మచ్చేందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, గణేష్ నాయక్, గోవర్ధన్ రెడ్డి, నవరాజ్, నర్సింహ, వెంకట్ గుప్తా, ఇబ్రహీం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదం

- చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన

**దశ, ఎల్బీనగర్ :** ఒక ఇంట్లో షార్ట్ సర్క్యూట్ తో జరిగిన అగ్నిప్రమాదంలో రూ, 2లక్షల ఆస్తి నష్టంతోపాటు ఒక యువకుడు తీవ్రంగా గాయపడిన ఘటన సోమవారం చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. చైతన్యపురి డివిజన్ న్యూమారుతి నగర్ కాలనీలో తడకమళ్ల శ్రీనివాస్ గుప్తా, మాలతి దంపతులు ఇద్దరు పిల్లలతో నివసిస్తున్నారు. సోమవారం ఉదయం శ్రీనివాస్ ఇంట్లో షార్ట్ సర్క్యూట్ సంభవించింది. వెంటనే మంటలు చెలరేగడంతో ఇంట్లో ఉన్న వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి. సుమారు రూ, 2లక్షలు విలువ చేసే గృహోపకరణాలు కాలిపోయాయి. ఈ ప్రమాదంలో శ్రీనివాస్ కుమారుడు ప్రణవ్(22) తీవ్రంగా గాయపడడంతో వెంటనే వైద్యచికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు, హైడ్రా, అగ్నిమాపక సిబ్బంది సంఘటను స్థలానికి చేరుకుని మంటలను వ్యాపించకుండా అదుపు చేశారు. సమాచారం అందుకున్న ఐదు నిమిషాల్లోనే ఎల్బీనగర్ ఫైర్ స్టేషన్ అధికారి శ్రీధర్ తన బృందంతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ఘటనా స్థలానికి కార్పొరేటర్ రంగా నర్సింహ గుప్తా , తహసీల్దార్, జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ సుజాత, ఆర్ఐ అశ్విని, చైతన్యపురి సీఐ వెంకటేశ్వర్లు ప్రమాదాన్ని పరిశీలించి, బాధితులను పరామర్శించారు. 4 రోజుల వరకు ఆహార పదార్థాలు, దుస్తులు అందజేస్తామని జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు.



రాష్ట్ర బిజెపి అధ్యక్షునిగా సోమవారం నామినేషన్ దాఖలు చేసిన రామచందర్ రావు ను తుంగతుర్తి బిజెపి నియోజకవర్గం ఇన్చార్జి కడియం రామచంద్రయ్య ఆధ్వర్యంలో బిజెపి నాయకులు కలిశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దండ శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు. -( దశ, హైదరాబాద్)

# సింగరేణికి శ్రీనివాసరావు సేవలు మరువలేనివి

- పదవి విరమణ సన్మాన సభలో అధికారుల ప్రశంసలు
- దంపతులకు సన్మాన మహోత్సవం



**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** సింగరేణి సంస్థలో సుమారు 35 సంవత్సరాల సుదీర్ఘ సర్వీసులో వివిధ గనులు డిపార్ట్మెంట్స్ నందు పనిచేసి ప్రస్తుతం పర్సనల్ డిపార్ట్మెంట్ వెల్ఫేర్ వింగ్ నందు కమ్యూనికేషన్ ఆఫీసర్ గా పనిచేస్తూ సోమవారం పదవీ విరమణ పొందిన సీనియర్ పర్సనల్ అధికారి టి.శ్రీనివాసరావుని ఘనంగా సన్మానించడం జరిగింది.

ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ సీనియర్ పర్సనల్ ఆఫీసర్ టి.శ్రీనివాసరావు పర్సనల్ డిపార్ట్మెంట్ లో సింగరేణి సంస్థలో పనిచేసిన విభాగాలలో అంకిత భావముతో పనిచేశారని వారి శేష జీవితం ఆయురారోగ్యలతో సుఖ సంతోషాలతో గడపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎం(పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం కవితా నాయుడు, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, డిజిఎం(పర్సనల్)లు కే.అజయ్ కుమార్, కేసా నారాయణరావు, పి.వేణు గోపాలరావు, వైవిఎల్ వర ప్రసాద్, ఎస్.వేంకటేశ్వరరావు, బి.రాజ గోపాల్, బి.శివ కేశవరావు, డివై. పిఎంలు వి.అనిల్ కుమార్, కే.ప్రవీణ్ కుమార్, కే.శివ కుమార్, కే.సంతోష్ కుమార్, జి.నాగేశ్వర రావు, కే.సునిల్ కుమార్, సీనియర్ పిఓ లు సీనియర్ పిఓ గౌస్ పాష, ఎం.శ్రీనివాస్, డివై.ఎఫ్ఎం ఈ.రమేష్, అకౌంట్స్ ఆఫీసర్ జే.వి.ఎస్.రామారావు, పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు, పర్సనల్ విభాగ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాగోల్ శివారులో వ్యక్తి దారుణ హత్య

- ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎల్బీనగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్

**దశ, ఎల్బీనగర్:** నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తిమ్మాయిగూడ శివారులో సోమవారం ఓ వ్యక్తిని గుర్తు తెలియని దుండగులు హత్య చేశారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. మృతుడి వద్ద లభించిన వివరాల ఆధారంగా మృతుడు కాచిగూడకు చెందిన అశోక్ యాదవ్ గా గుర్తించారు. అశోక్ యాదవ్ కాచిగూడలో జ్యూస్ షాపు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. తిమ్మాయిగూడ శివారులోని నిర్మానుష్య ప్రాంతంలో అశోక్ యాదవ్ మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పరిశీలించగా, దుండగులు బండరాయితో తలపై కొట్టి అశోక్‌ను హత్య చేసినట్లు ఆనవాళ్లు లభ్యమయ్యాయి. ఈ ఘటనపై నాగోల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. క్లూస్ టీం ద్వారా ఘటనా స్థలంలో ఆధారాలు సేకరిస్తున్నారు. హత్యకు గల కారణాలు, నిందితుల వివరాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. పాత కక్షలా? లేదా ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా? అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతుందని పోలీసులు తెలిపారు. ఎల్బీనగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. హత్యకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణను విధుల్లోకి తీసుకోవాలి: మద్దెల

**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** సర్కిల్ ఇన్స్పెక్టర్ బత్తుల సత్యనారాయణను సస్పెండ్ చేయడం అన్యాయం అమానుషమని ఆయనను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. బత్తుల సత్యనారాయణ వృత్తి పట్ల అంకితభావం నిబద్ధత నిజాయితీ కలిగి ఉన్న వ్యక్తిని అకారణంగా సస్పెండ్ చేయడం బాధాకరమన్నారు. బత్తుల సత్యనారాయణని వెంటనే విధుల్లోకి తీసుకొని పోస్టింగ్ ఇవ్వాలని లేకపోతే భావ సారూప్యత కలిగిన అన్ని వర్గాల ప్రజలను సమాయత్తం చేసి ఉద్యమాన్ని చేపడతామని ఆచార్య డాక్టర్ మద్దెల హెచ్చరించారు

# తొమ్మిది కార్లు ఢీ.. ప్రయాణికులకు స్వల్ప గాయాలు

**దశ, రంగారెడ్డి:** శంషాబాద్ ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధి ఔటర్ రింగ్ రోడ్డు పై రోడ్డు ప్రమాదం జరిగింది. అర్ధరాత్రి చెన్నమ్మ హోటల్ సమీపంలో ఒకదానికి ఒకటి కారు ఢీ కొట్టాయి. వరుసగా 9 కార్ల ఢీ కొనడంతో వాహనాలు . పాక్షికంగా ద్వంసం అయ్యాయి. కార్లలో ప్రమాణిస్తున్న ప్రయాణీకులు స్వల్ప గాయాలతో బయట పడ్డారు. ముందుగా ఒక కారు డ్రైవర్ మితిమీరిన వేగం తో దూసుకొని వచ్చి సడన్ గా బ్రేక్ కొట్టాడు. దాంతో కారు కంట్రోల్ తప్పి వరుసగా తొమ్మిది కారులు ఢీ కొన్నారు. ఘటనతొఓ రెండు కిలోమీటర్ల ట్రాఫిక్ జామ్ ఏర్పాడింది. ఓఆర్ఆర్ సిబ్బంది తో పాటు ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ ను క్లియర్ చేసారు.

# యాదగిరిగుట్ట దేవస్థానంలో చింతపండు చోరీ కేసు

- దోషులపై సీరియస్ యాక్షన్ షురూ
- పలువురికి సంజాయిషీ నోటీసులు, చార్జ్ మెమోలు, సస్పెన్షన్లు
- కమిటీ విచారణ లో విస్తుపోయే నిజాలు



**దశ, యాదగిరిగుట్ట :** శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఇటివల జరిగిన చింతపండు దొంగతనం సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగించింది .కేసుకు సంబంధించిన దోషులపై చర్యలు ప్రారంభమయ్యాయి. పులిహోర ప్రసాదానికి మూల సరుకు చింతపండు.దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎస్ వెంకట్రావు ఈ కేసు పై సీరియస్ గా స్పందించి ఐదుగురు సభ్యులతో కమిటీ వేశారు. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ కూడా ఒక ఉన్నత స్థాయి విచారణ కమిటీ నియమించారు . విచారణ అధికారులు యాదగిరిగుట్టకు విచ్చేసి దొంగతనం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. పలువురు సిబ్బందితో విషయం అడిగి తెలుసుకున్నారు .విచారణ కమిటీ తన నివేదికను సమర్పించింది. దీంతో తదుపరి చర్యలలో భాగంగా పలువురికి షోకాస్ నోటీసులు ...సంజాయిషులు.. సస్పెన్షన్లు చేపట్టారు. ప్రసాద విక్ర యశాల విభాగంలో స్టాక్ రిజిస్టర్ లో అవకతవకలు కనుగొన్నారు. స్టోర్ గుమస్తా పి నవీన్ ,సీనియర్ అసిస్టెంట్ ప్రసాదాల తయారీ సరుకుల హెచ్చుతగ్గుల వివరాలను పై అధికారులకు తెలియపరచక అవుట్సోర్సింగ్ సిబ్బంది దొంగతనం చేయడానికి అవకాశం కల్పించి విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన సహాయపాచకులు టి వాసు, ఎస్ బి సంతోష్, కృష్ణమాచార్యులకు పాటు సంజాయిషీ నోటీసులు జారీ చేశారు . అదేవిధంగా విధుల నుండి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు కూడా వెనువెంటనే జారీ చేశారు. ప్రసాదాల తయారీ స్టాక్ ను, రిజిస్టర్ను ఎప్పటికప్పుడు పరిశీలించక విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం, ఉదాసీనంగా వ్యవహరించడం, ఫలితంగా అజమాయిషి లోపించి క్రింది స్థాయి సిబ్బంది అవకతవకలకు పాల్పడేందుకు పరోక్షంగా అవకాశం కల్పించిన సంబంధిత పర్యవేక్షకుడు ఏ సత్యనారాయణ శర్మ, బి వెంకటేశం పై అభియోగాలు మోపారు . వారిని చార్జ్ మెమో ద్వారా సంజాయిషీ కోరారు.